నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
nipuna
Every Wednesday Free Suppliment
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
5 మార్చి 2025
పేజీలు 8




# ఇంటర్‌తో 'ఐఐఎం'లో ప్రవేశాలు

## జిప్‌మ్యాట్-2025



**ఇంజినీరింగ్, మెడిసిన్‌కు ప్రత్యామ్నాయ కెరీర్‌లోకి వెళ్లాలనుకుంటున్నారా? ఇంటర్‌తోనే ఐఐటీ వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలైన ఐఐఎంల్లో చదవాలనుకుంటున్నారా ? మేనేజ్‌మెంట్ కెరీర్‌లో అడుగు పెట్టాలనుకుంటున్నారా అయితే ఈ ప్రకటన మీ కోసమే... ఐఐఎంల్లో ఇంటర్‌తో ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ కోర్సు వివరాలు సంక్షిప్తంగా....**

### ఐఐఎం

- మేనేజ్‌మెంట్ విద్యలో దేశంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన విద్యాసంస్థలు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)లు. దేశవ్యాప్తంగా ఉన్న వీటిలో కొన్ని ఐఐఎంలు ప్రత్యేకమైన కోర్సులను ఆఫర్ చేస్తున్నాయి. వాటిలో ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్స్ ఒకటి.

### జిప్‌మ్యాట్

- జాయింట్ ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్ ఇన్ మేనేజ్‌మెంట్ అడ్మిషన్ టెస్ట్ (జిప్‌మ్యాట్)-2025. దీన్ని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహిస్తుంది.
- ఈ టెస్ట్ ద్వారా ఐఐఎం జమ్మూ, బోధ్‌గయ ఉమ్మడిగా అందిస్తున్న ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్ ఇన్ మేనేజ్‌మెంట్ (ఐపీఎం)లో ప్రవేశాలు కల్పిస్తారు.
- ఈ సంస్థలు ఎంబీఏ, పీహెచ్‌డీ ఇన్ మేనేజ్‌మెంట్, ఐపీఎం కోర్సులను ఆఫర్ చేస్తున్నాయి.

### ఐపీఎం

- ఇది ఐదేండ్ల పరిపాలన, నాయకత్వ అభిలాష ఉన్న యువ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన సృజనాత్మక ప్రోగ్రాం
- ప్రపంచస్థాయి సోషల్ సైన్సెస్, మేనేజ్‌మెంట్ ఎడ్యుకేషన్ ద్వారా సోషల్ కాన్షియస్, మేనేజర్స్, లీడర్స్‌ను తయారు చేయడమే లక్ష్యంగా ఈ ప్రోగ్రాంను రూపొందించారు.
- ఐపీఎం విద్యార్థులకు కింది అంశాల్లో నైపుణ్యం సాధించేలా చేస్తుంది. అవి...
- లాంగ్వేజ్ స్కిల్స్
- ఓరల్ కమ్యూనికేషన్ స్కిల్స్
- నాలెడ్జ్ ఆఫ్ ఫౌండేషనల్ సబ్జెక్ట్స్ ఫర్ మేనేజ్‌మెంట్ స్టడీస్
- నైతిక అవగాహన విజ్ఞానం
- శారీరక ఆరోగ్యం

### కోర్సును ఆఫర్ చేస్తున్న సంస్థలు

- ఐఐఎం- బోధ్‌గయ, జమ్మూ

**ఎవరు అర్హులు?**

- కనీసం 60 శాతం మార్కులతో ఇంటర్ (ఏ గ్రూప్ అయినా) ఉత్తీర్ణులై ఉండాలి. 2023, 2024లో ఉత్తీర్ణులు లేదా 2025లో సెకండియర్ పరీక్షలు రాస్తున్నవారు కూడా అర్హులు.

**ఎంపిక విధానం:** ఎన్‌టీఏ నిర్వహించే జిప్‌మ్యాట్ ద్వారా

- ఈ పరీక్ష కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీటీ) పద్ధతిలో నిర్వహిస్తారు
- ప్రశ్నలు మల్టిపుల్ చాయిస్ విధానంలో ఉంటాయి
- క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్- 33, డేటా ఇంటర్‌ప్రిటేషన్ అండ్ లాజికల్ రీజనింగ్- 33, వెర్బల్ ఎబిలిటీ అండ్ రీడింగ్ కాంప్రహెన్షన్ నుంచి 34 ప్రశ్నలు ఇస్తారు.
- ప్రతి ప్రశ్నకు నాలుగు మార్కులు.

మొత్తం 100 ప్రశ్నలు- 400 మార్కులు

- పరీక్ష కాలవ్యవధి- రెండున్నర గంటలు (150 నిమిషాలు)
- నెగెటివ్ మార్కింగ్ విధానం ఉంది. ప్రతి తప్పు జవాబుకు ఒక మార్కు కోతవిధిస్తారు
- ప్రశ్నపత్రం ఇంగ్లిష్‌లో ఉంటుంది

**ముఖ్యతేదీలు**
**దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
**చివరితేదీ:** మార్చి 10
**జిప్‌మ్యాట్ తేదీ:** ఏప్రిల్ 26 (మధ్యాహ్నం 3 నుంచి 5 వరకు)
**వెబ్‌సైట్:** https://exams.nta.ac.in/JIPMAT/

కేశవపంతుల వేంకటేశ్వరశర్మ